# గణపయ్య దివ్య ఆశీస్సులు అందరికీ ఉండాలి -కందుల



**మార్కాపురం ఆర్ సి ఇన్చార్జి పెన్ పవర్ ఆగస్టు 26**

ప్రజలందరికి విఘ్నేశ్వరుడి దివ్య ఆశీస్సులు నిండుగా ఉండాలని ఆ భగవంతుడ్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలియజేశారు. వినాయక చవితి రోజున వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే తలపెట్టిన ఏ కార్యంలోనైనా ఆటంకాలు ఇబ్బందులు లేకుండా విజయం సాధిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని ప్రతిమలతో పూజలు నిర్వహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజించడమే శ్రేయస్కరమని ప్రకృతి వరప్రసాదమైన మట్టితో చేసిన విగ్రహాలనే ఉపయోగించాలన్నారు. ప్రజలు వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కందుల ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

పెన్ పవర్
ప్రకాశం

# వినాయక చవితి పర్వదిన వేడుకలకు ఏర్పాట్లు

## మట్టి విగ్రహాలు వెలగ -పండ్లు, పూలు తదితర సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్న ప్రజలు.

## గిద్దలూరు నుంచి వినాయక విగ్రహాలను మండపాలకు తరలింపు...







**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 26**

వినాయక చవితి పర్వదినాన్ని ఆనందోత్సవాలతో, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రజలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈనెల 27వ తేదీ బుధవారం వినాయక చవితి పర్వదినం నిర్వహించుకోనున్నారు.ఆ సందర్భంగా ప్రజలు పండుగ రోజున పూజా కార్యక్రమాల అనంతరం నిమజ్జనం చేసేందుకు అవసరమైన మట్టి విగ్రహాలను పూజకు అవసరమైన వెలగ పండ్లు, నిమ్మకాయలు, పూలు ,పత్రి తదితర సామాగ్రిని ప్రజలు మంగళవారం సాయంత్రం నుంచి కొనుగోలు చేసి సిద్ధం చేసుకుంటున్నారు. దీనితో కొమరోలు పట్టణంలోని ప్రధాన వీధిలో మట్టి విగ్రహాలు ,పూలు తదితర దుకాణాలు వెలిశాయి. కాగా కొమరోలు ప్రతి సంవత్సరం సంవత్సరం రాజస్థాన్ కు చెందిన కళాకారులు విగ్రహాలను తయారుచేసి కొనుగోలుదారులకు అందుబాటులో ఉంచి విక్రయించేవారు. దీనితో కొమరోలు పట్టణంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు కొమరోలుకు వచ్చి వినాయక



విగ్రహాలను కొనుగోలు చేసి ట్రాక్టర్ల పై ఊరేగింపుగా తమ గ్రామాలలోని మండపాలకు తరలించుకుని వెళ్లేవారు. అయితే ఈ ఏడాది కొమరోలులో వినాయక విగ్రహాల తయారీ కేంద్రం మూతపడంతో కొమరోలు పై ఊరేగింపుగా తమ గ్రామాల్లోని మండపాలకు చేర్చుకుంటున్నారు. కొమరోలు లోని వినాయక విగ్రహాల విక్రయ కేంద్రం ఏడాది మూతపడడంతో గిద్దలూరు బేస్తవారిపేట తదితర ప్రాంతాలలోని విక్రయ కేంద్రాలలో వినాయక విగ్రహాలకు గిరాకీ పెరగడంతో ధరలు కూడా విపరీతంగా పెరిగాయని, గత ఏడాది కొమరోలులో ఐదు వేలు , పదివేల రూపాయలకు కొనుగోలు చేసిన చిన్న సైజు విగ్రహాలు ఏడాది 10,000 15000 రూపాయలు వెచ్చించి కొనుగోలు చేయవలసి వచ్చిందని పలు గ్రామాల ప్రజలు తెలిపారు. ఇక పెద్ద సైజు విగ్రహాలు సైజును బట్టి 20వేల నుంచి 80,000 రూపాయలకు విక్రయిస్తున్నట్లుగా వారు తెలిపారు. ఫోటో రైట్ అప్ కొమరోలు లోని ప్రధాన వీధిలో విక్రయాలకు సిద్ధంగా ఉన్న మట్టి వినాయక విగ్రహాలు, సామాగ్రి. గిద్దలూరు నుంచి కొమరోలు మీదుగా తమ గ్రామాలకు తరలించుకుని వెళ్తున్న వినాయక విగ్రహాలు.

# ఆధునిక వ్యవసాయం పై రైతులు అవగాహన పెంచుకోవాలి



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగస్టు 26**

రైతులు ఆధునిక వ్యవసాయం పై అవగాహన పెంచుకోవాలని ఏఓ శేషారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని చుండి రైతుసేవ కేంద్రం లో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా పంటల యాజమాన్య పద్ధతులు ,ఆధునిక వ్యవసాయము పై రైతులకు అవగాహన కల్పించారు. అన్నదాత సుఖీభవ- పి యం కిసాన్ పై రైతులు అడిగిన సమస్యలు మరియు సందేహాలను నివృత్తి చేసారు. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను రైతులందరికీ అర్థం అయ్యేలా క్షుణ్ణంగా వివరించారు. వ్యవసాయ యంత్రాల సర్వే లో రైతులు తమ దగ్గర ఉన్న ట్రాక్టర్, గొర్రు, నాగళ్లు ఇతర యంత్రాలను వ్యవసాయ సిబ్బంది ద్వారా నమోదు చేయించుకోవాలని తెలియజేసారు . ఈ కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది రఘువీర్, హరికృష్ణ , గ్రామా రైతులు పాల్గొన్నారు.

# దొడంపల్లి ఘర్షణలో కేసులో ఇరు వర్గాలకు చెందిన 21 మందిపై కేసులు నమోదు చేశాం సీఐ సురేష్



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 26**

గిద్దలూరు మండలం దొడ్డంపల్లె గ్రామంలో సోమవారం వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాల తరలింపు నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుందని. ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడగా, మరో ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారని. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఘర్షణకు కారణమైన 21 మందిపై కేసు నమోదు చేసినట్లు అర్బన్ సీఐ సురేష్ మంగళవారం తెలిపారు. ఉద్దేశపూర్వకంగా అల్లర్లు సృష్టించి గొడవలకు కారణమయ్యే వారిని చట్టపరంగా శిక్షిస్తామని సీఐ సురేష్ ప్రజలను తీవ్రంగా హెచ్చరించారు.

# వినాయక చవితి వేడుకల నిర్వహణలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

## దొడంపల్లి లో ఉద్రిక్తం
## ఘర్షణలో ఐదు మందికి గాయాలు
## వైద్య శాలకు తరలింపు
## కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సిఐ సురేష్



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 26**

గిద్దలూరు మండలం దొడంపల్లి లో వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలఏర్పాటులో విషయంలో తలెత్తిన వివాదం చిలికి చిలికి ఘర్షణకు దారితీసింది. ఈఘర్షణలో ఇరువర్గాలో ఐదుమంది కి గాయాలయ్యాయి. క్షతగాత్రులను గిద్దలూరు వైద్య శాలకు తరలించి చికిత్స జరిపిస్తున్నారు. సోమవారం నాడు ఒక వర్గం వినాయక విగ్రహాన్ని తీసుకొచ్చి గ్రామములో ని రామాలయం వద్ద ఏర్పాటుచేశారు. మరోవర్గం వినాయక విగ్రహాన్ని తీసుకొస్తూ బాణసంచా పిలుస్తున్నారు , దీంతో ప్రత్యర్థి వర్గం బాంసంచా నిప్పు రవ్వలు మెడపాడతాయని టపాసులు పేల్చవద్దని విభేదించింది ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ ప్రారంభమై చిలికి చిలికి తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణ లో ఐదుమందికి గాయాలయ్యాయి . క్షతగాత్రులను గిద్దలూరు వైద్య శాలకు 108 ద్వారా తరలించారు. గిద్దలూరు సీఐ సురేష ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గత వారం పదిరోజులుగా పోలీసు వర్గాలు శాంతియుతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని , ఎన్ని విధాలా చెప్పినా ఆంక్షలు విధించి నా గ్రామాల్లో వర్గాల మధ్య ఆధిపత్యం పోరు తో ఇలాఘర్షణలు చోటు కుంటున్నాయి.

# డ్రోన్లు నేరాల నియంత్రణకు డేగ కన్నులు

## డ్రోన్ కెమెరాతో మరింత సమర్థవంతంగా పోలీస్ విధుల నిర్వహణ
## నేరాలను నియంత్రించడానికి, అరికట్టడానికి ప్రత్యేక నిఘా
## ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్





**మార్కాపురం ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఆగస్టు 26**

నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని జిల్లాలో శాంతి భద్రతలను మరింత మెరుగుపరచడమే తమ లక్ష్యమని ఎస్పీ దామోదర్ అన్నారు.మార్కాపురం రూరల్ మండలం, కోలభీమినిపాడు గ్రామానికి చెందిన బి. పోలిరెడ్డి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అత్యాధునిక డి.జె.ఐ ఎయిర్ 3 ఎస్ మోడల్ డ్రోన్ కెమెరా ను జిల్లా ఎస్పీ కి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ వంటి కీలక పోలీసింగ్ విభాగాల్లో డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ సమర్థవంతమైన నిఘాను కొనసాగిస్తున్నామని తెలిపారు. పోలీస్ శాఖకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్ ను మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ కు జిల్లా ఎస్పీ అందచేశారు. జూదం, బహిరంగ ప్రాంతాలను డ్రోన్ల ద్వరా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ప్రాంతాలు, శివారు ప్రాంతాలు, తోటలు వంటి ప్రాంతాలను గుర్తించి ముందస్తు నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వెలిగండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన ఓ బాలుడిని డ్రోన్ కెమెరా సహాయంతో గుర్తించి, వారి తల్లిదండ్రులకు అప్పగించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, మార్కాపురం సీఐ సుబ్బారావు, మార్కాపురం రూరల్ ఎస్సై అంకమ్మ రావు, కొత్తపల్లి గ్రామానికి చెందిన యం.వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# వినాయక చవితి పర్వదిన వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

*శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.*

*మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి -నిమజ్జన కార్యక్రమంలో డిజె సౌండ్ లు నిషేధం.*

*మండపాల నిర్వాహకులకు గిద్దలూరు సీఐ రామకోటయ్య సూచనలు సలహాలు.*





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 26**

వినాయక చవితి పర్వదిన వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని గిద్దలూరు సిఐ రామకోటయ్య కోరారు. మంగళవారం కొమరోలు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల మండపాల నిర్వహణతో కొమరోలు ఎస్సై నాగరాజు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు .ఆ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గిద్దలూరు సిఐ రామకోటయ్య మాట్లాడుతూ, వినాయక పర్వదిన వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు .శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండపాలను ప్రధాన రోడ్ల కూడళ్లలో, రోడ్ల అంచుల్లో ఏర్పాటు చేసుకోవద్దని, వాహన ,ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా లేని ప్రదేశాలలో మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. మండపాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుందని ఆయన సూచించారు. మండపాలలో రాత్రి వేళల్లో నిర్వాహకులలో ఒకరు తప్పనిసరిగా కాపలాగా ఉండాలని అంటూ, రాజకీయ రంగు పులిమి అల్లర్లు సూచిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన మరో సహచరించారు. నిమజ్జనం రోజున డిజె సౌండ్ లు ఏర్పాటు చేయడం నిషేధమని ,అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కమిటీ సభ్యులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా చిన్నారులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనకుండా చర్య తీసుకోవాలని, నీటి కుంటల వద్దకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. వినాయక విగ్రహాలను మండపాలకు చేర్చే సందర్భంలో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. నిమజ్జనం జరుపుకునే తేదీని ముందుగా పోలీసులకు తెలియ జేయాలని, మండపాలు ఏర్పాటు చేసుకునేవారు ముందస్తుగా పోలీసుల అనుమతితోపాటు విద్యుత్ శాఖ , అగ్నిమాపక శాఖ అధికారులతో ముందస్తుగా అనుమతులు కూడా పొందాలని కోరారు. విద్యుత్ తీగల కు అతి సమీపంలో మండపాలు ఏర్పాటు చేసుకోవద్దని, ఆ సందర్భంగా ఎలాంటి చిన్నపాటి ప్రమాదం జరిగినా, అందుకు కమిటీ సభ్యులే బాధ్యత వహించవలసి ఉంటుందని సిఐ రామకోటయ్య హెచ్చరించారు. అనంతరం ఎస్సై నాగరాజు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆ కార్యక్రమంలో కొమరోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్లు పలు గ్రామాల నుంచి వచ్చిన వినాయక విగ్రహాల మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ మంజూరు చేయాలి

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 26**

మండలంలోని దర్శి తిమ్మక్క పల్లి, ఎగువ పల్లి, గుమ్మినేని పల్లి కాలనీ, జినుగు వారి పల్లి, మైలు చర్ల మొదలగు గ్రామాలలో పాఠశాలలు లేక విద్యార్థులు ఒక కిలో మీటర్ కంటే ఎక్కువ దూరం లో ఉన్న ముండ్లపాడు, తిమ్మ రాజు పల్లి, గుమ్మినేని పల్లి, అయ్యవారి పల్లి, వి బయలు మొదలైన పాఠశాలల్లో చదువు కొంటున్నారని, గ్రామీణ ప్రాంతాల ఈ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ మంజూరు చేయాలని ఏపీటీఎఫ్ సి యస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జె యస్ ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నిబంధనలు పేరుతో గతంలో ఇస్తున్న ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ ఇప్పుడు ఇవ్వక పోవడం దారుణమని తెలిపారు.దూరప్రాంతాల నుండి విద్యార్థులు నడుచుకుంటూ పాఠశాలకు చేరుకోవడం అత్యంత కష్టసాధ్యమైంది. రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల హాజరు తగ్గిపోతోంది. ఇది విద్యార్థుల చదువు మీద ప్రతికూల ప్రభావం చూపుతోంది. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం వెంటనే ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ మంజూరు చేయాలి" అని వారు స్పష్టం చేశారు.ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకుని, విద్యార్థుల చదువుకు అడ్డంకులు తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసిన అబ్బురపరచిన చిన్నారులు



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 26**

జె పి చెరువు ప్రాథమిక పాఠశాలలో చిన్నారులు మట్టివినాయక విగ్రహాలను తయారు చేసి పాఠశాల ఉపాధ్యాయులను, గ్రామస్తులను అబ్బురపరచారు. మట్టి వినాయకుడి ని పూజించండి, పర్యావరణాన్ని పరిరక్షించండి అనే సందేశమిచ్చారు. చిన్నారులు వివిధ వైవిధ్యం గల వినాయక విగ్రహాలను తమ చిన్నారి చేతులతో రూపొందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ , వి శ్రీనివాసులు చిన్నారులను అభినందించారు.

## కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో మథర్ థెరిస్సా జయంతి వేడుకలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 26**

కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల లో మధర్ థెరిస్సా జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ మధర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీన్ వీరన్న గౌడ్ మాట్లాడుతూ పేదల సేవలో తరించిన మానవతా మూర్తి జీవితాన్ని అభాగ్యుల కోసం త్యాగం చేసిన త్యాగమూర్తి మదర్ థెరిస్సా అని అన్నారు. సేవ యొక్క ఫలితం సంతృప్తి అంటూ సమాజసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలి సేవలను గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## యడవల్లి గంటవాని పల్లె గ్రామాలలోపొలం పిలుస్తోంది కార్యక్రమం






**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 26**

మండల పరిధిలోని యడవల్లి మరియు గంటవాని పల్లె గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామం లో సాగు చేసిన ప్రత్తి పంటను సందర్శించి ప్రత్తి పంటలో సస్య రక్షణ చెర్యలు గురించి తెలియజేయడం జరిగింది. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా - పంట డిజిటల్ సర్వే గ్రామం లో ఉన్న అన్ని సర్వే నెంబర్ లను గ్రామ వ్యవసాయ సహాయకులు జియో కోఆర్డినేషన్ ద్వారా పంటలను నమోదు చేస్తున్నారు. కాబట్టి రైతులందరు తప్పనిసరిగా మీరు సాగు చేసిన పంటలను అన్నింటిని సెప్టెంబర్ 15 వ తేది లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉద్యాన సహాయకులు కృష్ణవేణి, ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సైకిల్ యాత్ర

**ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ -4 వరకు**

**పోస్టర్ ఆవిష్కరిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు.**




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 26**

ఈనెల 28న గిద్దలూరులో విద్యా పరిరక్షణ జిల్లా సైకిల్ యాత్ర ప్రారంభ సభ నిర్వహించనున్నట్లు ఈ ప్రారంభ సభలో విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కొమ్ము నూరి , అరుణ్ , డి తేజ లు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థులను చైతన్యవంతులను చేస్తూ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామన్నా. ఈయాత్ర జయప్రదం చేయాలని కోరారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు కేటాయించిన యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటి, మార్కాపురం మెడికల్ కాలేజీ, గిద్దలూరు, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజీ, మార్కాపురం, దర్శి లో డిగ్రీ కాలేజీల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలన్నారు. జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీకే రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని. సంక్షేమ హాస్టల్స్ కు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు 3000 పెంచాలని, వార్డెన్, సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని వసతి గృహాలకు సొంతభవనాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపి కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలన్నారు మధ్యాహ్న భోజన పథకానికి మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఒంగోలులో ప్రభుత్వ డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని. డిమాండ్ చేస్తూ జరుగుతున్న సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని కోరారు సందర్భంగా. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సుభాష్, కుమార్ పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై ఎన్ఫోర్స్మెంట్ టీం దాడులు





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 26**

గిద్దలూరు లోని పలు ఎరువుల దుకాణాల పై ఎన్ఫోర్స్మెంట్ టీం అధికారులుతహసీల్దార్. ఆంజనేయ రెడ్డి, మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి,మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ లో భాగంగా గిద్దలూరు లోని శ్రీ కృష్ణ ట్రేడర్స్, చీతిరాల నాగేశ్వరావు, శ్రీ మణికంఠ రైతు డిపో దుకాణాలు, గోడౌన్ లను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, ఇన్వాయిస్లు, ఐ ఎఫ్ ఎమ్ ఎస్ స్టాక్ మొదలైనవి తనిఖీ చేసి, యూరియ అవసరం ఉన్న రైతులకు మాత్రమే ఇవ్వవాలని, పొలాన్ని వేసిన పంటను బట్టి యూరియ ఇవ్వవాలని,, మన జిల్లా కి కేటాయించిన ఎరువులు ఇక్కడ రైతులకు మాత్రమే విక్రయించాలని ఆదేశించారు .ఎవరూ కూడా ఎమ్ ఆర్ పి ధరలకు మించి అమ్మిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . స్టాక్ ఉంచుకొని లేవని రైతులను వెనక్కి పంపకూడదన్నారు . ఎరులదుకాణాలో ఓ-ఫార్మ్ లైసెన్స్ లో జత కానందున 16.2 మెట్రిక్ టన్నులు కాంప్లెక్స్ ఎరువులు మొత్తం రూ.315600/-అమ్మకాలు నిలుపుదల చేశారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవరచుకోవాలి



**మండల తహసిల్దార్ కృష్ణారెడ్డి**

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 26**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలని మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి చెప్పారు. మంగళవారం నాడు స్థానిక వీరిశెట్టి కళాశాల లో జరిగిన స్వాగత వేడుకలు సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సభకు కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కృషి, పట్టుదల, సాధన లాంటి మంచి లక్షణాలు లేకుండా ఫలితాన్ని ఆశించడం అవివేకం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ ఎంతో కీలకమైంది అన్నారు. ఆ దశలో ఎటువంటి పొరపాటు జరిగినా బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే అవుతుందని తహసిల్దార్ కృష్ణారెడ్డి సూచించారు. విద్యాభివృద్ధి కోసం బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ విజయలక్ష్మి, మాజీ జెడ్పిటిసి కాటూరి నారాయణ బాబు, విశ్రాంత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గంట సాయి తదితరులతో పాటు కళాశాల విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్లబ్ బుకింగ్ చేసుకోవాలి

**వ్యవసాయ అధికారి పి మధుబాబు**

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 26**

మండలంలోని ముండ్లపాడు మరియు ఎ.కొత్తపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలొ పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంనకు మండల వ్యవసాయ అధికారి పి. మధుబాబు పాల్గొని మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు రైతు సేవా కేంద్రం అధికారుల ద్వారా తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు అలాగే క్రాఫ్ ఇన్సూరెన్స్ ( ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన) ఆరు పంటలకు మన జిల్లాలో నోటిఫైడ్ క్రాప్స్ కింద కంది, సజ్జ, మినుము, వరి, ఎర్ర మిరప, పంటలకు నోటిఫైడ్ క్రాప్స్ కు ప్రీమియం కట్టుకోవచ్చని తెలిపారు. రైతు కట్టవలసిన ప్రీమియం ఈ 5 పంటలకి ఆగష్టు 31 వరకు అవకాశం ఉందని తెలిపారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకానికి అర్హత పొందాలంటే ప్రతి రైతు ఆధార్ భూమికి అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు వి.శ్రీకాంత్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.




## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మన్నేపల్లి కార్తీక్ నాయుడు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 26**



వినాయక చవితి పండుగ సందర్భంగా మండల తెలుగు యువత నాయకులు పంచాయతీ వార్డు సభ్యులు మన్నేపల్లి కార్తీక్ నాయుడు ప్రజలందరికీ ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటిలో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం కలగాలని, వినాయకుని ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజలు ఐక్యమత్యం, సామరస్యం, సాంప్రదాయ విలువలు మరింత బలోపేతం కావాలని ఈ వినాయక చవితి పండుగను ప్రజలు సుఖశాంతులతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎరువుల దుకాణాలను ఆకస్మాతుగా తనిఖీ






**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 26**

మండలం లోని ఎరువుల దుకాణాల ను ఎంపోర్స్మెంట్ టీం వారు నాలుగు ఎరువుల దుకాణాలను ఆకస్మాతుగా తనిఖీ మంగళవారం చేయడం జరిగింది. ఈ ఎరువుల దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అయినా తహసీల్దార్ మండల వ్యవసాయ అధికారి పోలీస్ శాఖ వారు జాయింట్ గా వెళ్ళి ఎరువుల దాకణాల, తనిఖీ చేసి యజమానులకు పలు సూచనలు చేసారు. యూరియా, మరియు ఇతర ఎరువులు పొలం ఉన్న రైతులకు, పంటలు సాగు చేసిన రైతులకు, మండలం లో ఉన్న రైతులకు మాత్రమే ఎరువులు అమ్మకాలు చేయాలనీ, అలాగే ఎరువుల మీద కృత్రిమ కొరత ఉన్నట్లు చేస్తే అట్టి దుకాణలా యజమానులపై చట్ట పరమైన చెర్యలు తీసుకోవడం జరుగుతుంది అని, అలాగే ఎం.ఆర్.పి ధర లకే ఎరువులు అమ్మకాలు చేయాలనీ తహసీల్దార్ సిహెచ్.అశోక్ కుమార్ రెడ్డి గారు తెలిపారు. అనుమతి పత్రాలు లేని కారణం గా 12.100మెట్రిక్ టన్నులు గల ఆర్ఎస్ :4,22,000/- విలువ గల ఎరువులను అమ్మకాలు నిలుపుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేసిన ఉపాధ్యాయులు




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 26**

మండలంలోని ఆనికాళ్ళపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జె. భారతి , అలేఖ్య, అంగన్వాడి కార్యకర్త షేక్ షహనాజ్ మంగళవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణానికి హానీ కలగకుండా మట్టి వినాయక విగ్రహాలను స్థానిక ప్రాథమిక పాఠశాలలో తయారుచేసి విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత , ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల బదులు మట్టి విగ్రహాలను ఉపయోగిస్తే పకృతి సమతుల్యం కాపాడుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు విద్యార్థులు ఆనందంగా మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించి సంతోషం వ్యక్తం చేశారు.

# ఘనంగా భారతరత్న మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 26**

యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల పాఠశాలలో భారతరత్న సేవామూర్తి మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పగిడి వేణుగోపాల్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా తన సామాజిక సేవల ద్వారా ప్రపంచ స్థాయి గుర్తింపు పొంది తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి కష్టాల్లో ఆపదల్లో ఉన్నవారిని వెతికి అక్కున చేర్చుకొని సేవలు అందించారన్నారు ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం అని నేటి తరం యువతి యువకులు మదర్ థెరిస్సా సేవా తత్పర తను ఆద ర్శంగా తీసుకునిసేవా భావం అలవర్చుకోవాలన్నారు తదుపరి పిల్లలకు పండ్లు బ్రెడ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి యువ ప్రగతి పథం సభ్యులు రత్నం పీరయ్య సిద్దయ్య భార్గవ్ శ్రీనివాసులు నరేంద్ర నాయబ్ కిషోర్ పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ మండపాల ఏర్పాట్లలో ఉత్సవ కమిటీలు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 26**

వినాయక చవితి పండుగ ను పురస్కరించుకొని మండల కేంద్రం మరియు పలు గ్రామాలలో గణేష్ ఉత్సవ కమిటీలు మండపాలు ఏర్పాట్లు చేస్తున్నారు భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు ఆకర్షనీయమైన అలంకరణలు, విద్యుత్తు వెలుగులతో మండపాలను తీర్చిదిద్దుతున్నారు భక్తులు సౌకర్యంగా దర్శనం చేసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు పానీయాలు సౌండ్ సిస్టమ్స్ సాంస్కృతిక కార్యక్రమాల షెడ్యూలను సిద్ధం చేస్తున్నారు వినాయకుని విగ్రహాలు ప్రతిష్టించేందుకు ఏర్పాట్లు చురుకుగా కొనసాగుతున్నాయి వినాయక చవితి వేడుకలు భక్తి ఆనందాలతో అంగరంగ వైభవంగా జరుగనున్నాయని ఉత్సాహం ప్రజలలో కనిపిస్తుంది ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏడాదిలో మహా ప్రధానమైన పర్వదినం, మహాగణపతి పార్వతీ తనయుడుగా ఆవిర్భవించిన రోజు విఘనాలకు సకల దేవ గణాలకు అధిపతి అన్ని శుభకార్యాలకు తొలి పూజ అందుకొనే వినాయకుడు భాద్రపద మాస చతుర్థి నాడు జన్మించడంతో వినాయక చవితి వేడుకలను శాస్త్రోక్తంగా గణపతి ప్రతిమను బంగారంతో గానీ, వెండితోగానీ, రాగితోగానీ, మట్టితోగానీ, ఏమీ లేకపోతే తమలపాకు మీద పసుపుతో వినాయకుడిని చేసి అర్చించాలని దూర్వాలు, బిల్వాలు(మారేడు) గణపతికి ప్రీతికరాలు. కనుక వాటితో అర్చించాలి. అవికాక శాస్త్రంలో చెప్పబడిన 21పత్రాలతో పూజించాలి ఇవన్నీ ఓషధీయ విలువలున్న పత్రాలు.ఇంటిల్లిపాదీ, ఊరూ వాడా పూజించుకునే పర్వమిది. కొన్నిచోట్ల నవరాత్రులు చేసే సంప్రదాయం ఉంది. ప్రతి ఇంటా యథావిధి గణపతిని పత్రాలతో పూజించి ఆయనకు ప్రీతికరంగా ఉండ్రాళ్ళు, కుడుములు, వెలగ, అరటి, కొబ్బరి మొదలైన ఫలాలు నివేదించాలి.పాలవెల్లి అలంకరణమే ఒక చక్కని అనుభూతి. మొక్కజొన్న పొత్తులు, వెలగ, కమల మొదలైన పళ్ళు, కాయలు పాలవెల్లి నుండి వ్రేలాడదీసి, మామిడి తోరణాలు, చిన్న అరటి మొక్కలు మొదలైన వాటితో అలంకరించి సర్వసస్యాధిదేవునిగా సర్వ లోకేశ్వరునిగా వినాయకుని పూజిస్తారు. ఈస్వామి ఆరాధన వల్ల అన్ని శుభాలు లభిస్తాయి. వెంటనే దయ చూపించే సులభ ప్రసన్నుడు విఘ్నరాజు అనివినాయక చవితి నాడు



మండపాలు చక్కగా, పర్యావరణ హితంగా, కలసికట్టుగా, ఉదయం ,సాయంత్రం పూజలు, దేముని పాటలు, చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వినాయక మండపాలు ఏర్పాట్లు చేసుకొని, ప్రజలు విఘ్నేశ్వరుని ప్రార్థించడం వలన విఘ్నాలు తొలగి, ఆటంకాలు లేకుండా సకల కార్యసిద్ధి కలగాలని ఐక్యమత్యంతో కలిసిమెలిసి పండుగ జరుపుకోవాలని పలువురు ప్రజలు కోరారు.

# 17,18 బ్లాక్ లకు నూతన ఇన్చార్జిలు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు 26**

పట్టణంలోని 17,18వ బ్లాక్ లకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లుగా షేక్ కరీముల్లా, సయ్యద్ గఫూర్ లు ఎన్నికయ్యారు. మార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్న రాంబాబు, టౌన్ ప్రెసిడెంట్ షేక్ సలీం ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. ఇన్చార్జిగా నియమించిన అన్నా రాంబాబుని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ నజీర్,మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా షేక్ మొహమ్మద్ రఫీ, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు

**ముత్తుముల అశోక్ రెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 26**

విఘ్నాలకు సకల దేవగణాలకు అధిపతి, అన్ని శుభకార్యాలలో తొలి పూజ అందుకొనే వినాయకుడు భాద్రపద మాసం చతుర్థి నాడు జన్మించినందున ఆ రోజును దేశ ప్రజలు వినాయకచవితిగా జరుపుకొంటారని. స్వాతంత్ర్య పోరాట సమయంలో ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందించుటకు సామూహిక గణపతి ఉత్సవాలకు శ్రీకారం చుట్టడంజరిగిందని. విఘ్నేశ్వరస్వామిని ప్రార్థించడం వలన ఎలాంటి విఘ్నాలు , తొలగి, ఆటంకాలు లేకుండా సకల కార్యసిద్ధి జరిగి నియోజకవర్గం మరింత అభివృద్ధి జరిగినియోజకవర్గ ప్రజలు మనకు ఆనందమయ జీవితం గడపాలని ఆకాంక్షస్తూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మట్టితో చేసిన విఘ్నేశ్వరస్వామిని నవరాత్రులు నియోజకవర్గ ప్రజలందరు ఇండ్లలోను సమూహికంగాను నిష్టతో పూజించి, ఈ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరుచూ మీకు వినాయకచవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేయస్తున్నాను.

# రైతులకు ఈ సీజన్లో అవసరమైన యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలి

**యూరియా అందలేదని ఏ రైతు అనకూడదు**

**యూరియా ఇతర ప్రాంతాలకు తరలించకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి**

**ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా చడాలి**



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 26**

గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం నాడు నియోజకవర్గంలోని ఆరు మండలాల వ్యవసాయ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో సాగులో ఉన్న పంటలకు అవసరమైన ఎరువులు, ముఖ్యంగా యూరియా రైతులకు సరిపడా అందుబాటులో ఉన్నాయా అనే అంశంపై సమగ్రంగా విచారణ చేశారు. రైతు సేవా కేంద్రాలు , ప్రైవేట్ డీలర్ల వద్ద తగినంత యూరియా స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎక్కడా కూడా యూరియా కొరత ఏర్పడకుండా, రైతులకు అవసరమైన మేరకు ఎరువులను వెంటనే అందజేయాలని, కేటాయించిన యూరియా పూర్తిగా స్థానిక రైతులకే అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఎరువులు బయటకు మళ్లించే ప్రయత్నాలు గమనించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు కొనసాగించాల్సిందిగా ఎమ్మెల్యే అశోకరెడ్డి వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహణ

**ఏవో షేక్ .మహమ్మద్**




**పెన్ పవర్, కంభం ఆగస్టు 26 :**

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పిస్తూ ఆయా గ్రామాల్లో రైతులు వ్యవసాయ సూచనలను పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్. మహమ్మద్ కోరారు. కంభం మండలంలోని దర్గా చిన్న కంభం గ్రామాలలో మంగళవారం పర్యటించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మహమ్మద్ మాట్లాడుతూ రైతులు పంటలకు భీమా చేయించు కోవాలని చెప్పారు. మన జిల్లాలో ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం క్రింద 6 పంటలు, వాతావరణం భీమా కింద ప్రత్తి పంటను నోటిఫై చేయడం జరిగిందని. మొత్తం 7 రకాల పంటలకు భీమా చేయించు కోవడానికి అవకాశం ఉందని తెలిపారు.అవి1.వరి పంటకు ఆగస్టు 15 వరకు,మిరప, మినుము,నూగు, సజ్జ, కంది పంటల కు ఈ నెల 31 వరకు బత్తాయి,మామిడి జామ,టిష్యూ కల్చర్ అరటి పండ్ల తోటలకి 40% రాయితీ మరియు హైబ్రిడ్ కూరగాయల సాగు కి 50% మరియు శాశ్వత కూరగాయల పందిరి లకు 50% రాయితీ పై మరియు వ్యక్తిగత నీటి కుంటలకి 50%రాయితీ పై పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వాడ వాడల కొలువుదీరనున్న వినాయక స్వాములు

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 26**

గిద్దలూరు పట్టణంలో వాడ వాడల వినాయక మండపాలు వెలుస్తున్నాయి. ప్రతి మండపంలో వివిధ భంగిమలలో ఉన్న వినాయకులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది అధికంగా మండపాలు వెలిశాయి. ఈ ఏడాది విగ్రహాల ధరలు కూడా బాగానే పలుకుతున్నాయి. పట్టణంలో ప్రధానంగాపొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్లో నవవస్త్ర గణపతి మండపం, అదేప్రాంతంలో నృత్య గణపతి మండపాలు ప్రత్యేక ఆకర్శణంగా దర్శనమిస్తాయి.భక్తులు అన్ని మండపాలు దర్శించి పూజాధికార్యక్రమాల నిర్వహిస్తారు. ప్రతి మండపం ను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్వాములను మండపాలు కు తరలించారు. బుధవారం నాడు శాస్త్రోక్తంగా స్వాములను ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తారు. ఈ ఏడాది ప్రభుత్వం వినాయక మండపాల కు ఉచిత విద్యుత్ సరఫరాకు అనుమతి నిచ్చింది. దీంతో మండపాల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలి



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగష్టు 26**

సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో, అంకిత భావంతో పనిచేయాలని ఎంపిడిఓ నరేంద్ర దేవ్ అన్నారు. మంగళవారం మండలంలోని అయ్యవారి పల్లి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కొన్ని కార్డులను గ్రామస్తులకు స్వయంగా ఆయనే పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ , ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు.


# సాయి బాలాజీ లో మదర్ థెరిస్సా జయంతి



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగష్టు 26**

పట్టణంలోని శ్రీ సాయిబాలాజి పాఠశాలలో మదర్ మదర్ థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆమె జయంతిని పురస్కరించుకొని చిన్నారులు, ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మస్తాన్ వలి మీదర్ థెరిస్సా యొక్క సేవలను, తెగువను విద్యార్థులకు వివరించారు. మనం ఎప్పుడూ పుట్టాము అన్నది ముఖ్యం కాదని మన సేవలు అవసరమైన చోట తన, మన, పర బేధాలు లేకుండ సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమలేశుని దర్శించుకున్న గునుపూడి దంపతులు



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 26**

తిరుమల వెంకటేశ్వర స్వామిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంగళవారం నాడు భాస్కర్ తో పాటు, ఆయన సతీమణి, మాజీ ఎంపీటీసీ గునుపూడి మాధవి, తనయుడు గునుపూడి చేతన్ లు వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకోవడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోపాటు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం నాయకులు, మంత్రులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని తాము వెంకటేశ్వరుని కోరుకోవడం జరిగిందని భాస్కర్ చెప్పారు.

# ఎరువుల షాపులను తనిఖీ చేసిన మండల బృందం...







**అర్ధవీడు, పెన్ పవర్ ,ఆగస్టు 26**

అర్ధవీడు మండలంలోని దొనకొండ మరియు పెద్ద కందుకూరు గ్రామాల్లోని ఎరువుల షాపులను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలు లో అర్ధవీడు మండల తహసిల్దార్ గారు నాగార్జున రెడ్డి మరియు మండల వ్యవసాయ అధికారి జి శివగంగ ప్రసాద్ మరియు పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, దొనకొండ గ్రామంలో లోని ఎరువుల షాపును తనిఖీ చేసి యూరియా ఎరువుల నిలువలను పరిశీలించి అవసరమైనటువంటి పత్రాలను తనిఖీ చేయడం జరిగింది. ఎటువంటి వ్యత్యాసాలు లేకపోవడంతో అధికారులు సదరు షాపు యజమానికి కృత్రిమంగా యూరియా నిల్వలను ఉంచి అధిక ధరలకు అమ్మినచో కఠిన చర్యలు తీసుకొని సదరు షాపు యొక్క లైసెన్సును రద్దు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# రైతులకు ఎరువులు సక్రమంగా అందజేయాలి

## *మండల తహసిల్దార్ కృష్ణారెడ్డి*




**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 26**

రైతులకు ఎరువులు పురుగుమందులను ఎటువంటి ఆటంకం లేకుండా అందజేయాలని మండల తహసిల్దార్ ఎంపీ కృష్ణారెడ్డి చెప్పారు. మంగళవారం నాడు పొదిలిలో ఎరువుల దుకాణాలపై ఎన్ఫోర్స్మెంట్ టీం దాడులు జరిపింది. ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఎరువుల షాపుల యజమానులు తమ వ్యాపారాలు సాగించుకోవాలన్నారు. కాకుండా తమ స్వలాభం కోసం ఎరువులు, పురుగుమందుల కృత్రిమ కొరత సృష్టిస్తే, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని, కొనుగోలు సమయంలో రైతులకు తప్పక రసీదులు ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే ఎరువుల దుకాణాల యజమానులు తమ షాపుల ముందు స్టాక్ బోర్డులు విధిగా ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కృష్ణారెడ్డి సూచించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను వ్యతిరేకించే ఎరువుల షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని తహసిల్దార్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ టీం పలు ఎరువుల దుకాణాల్ని పరిశీలించారు. అలాగే తమ తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని 31 వేల 900 రూపాయల విలువ కలిగిన యూరియా స్టాక్ ను సీజ్ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి తోపాటు పొదిలి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# వెదురు సాగు చేసి అధిక లాభాలు పొందండి

## కోఆర్డినేటర్ ప్రసంగి..



**అర్ధవీడు, పెన్ పవర్, ఆగస్టు 26**

తమ పొలాలలో వెదురు సాగు చేసి అధిక లాభాలు పొందాలని ఇండస్ట్రీ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ ప్రసంగి అన్నారు . మంగళవారం మండల మహిళా సమైక్య కార్యాలయం నందు ఏపీఎం రమేష్ అధ్యక్షతన అర్ధవీడు మండలంలోని విఓఎ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదురు సాగు అనేది నాలుగు సంవత్సరముల నుండి 45 సంవత్సరాల వరకు వస్తుందని దీంతో అధిక లాభాలు పొందవచ్చుని అన్నారు . కుటుంబ ఆదాయం పెంచుకోవటంతో పాటు జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ దానం మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని డ్వాక్రా సంఘ సభ్యులు రైతుల చేత వెదురు సాగు చేయించాలని అన్నారు . దీంతో వారికి ప్రతి సంవత్సరం ఆదాయం తో పాటు జీవనోపాధి పెరుగు మెరుగుపడటమే కాకుండా అధిక ఆదాయాన్ని పొందుతారని అన్నారు. ఏపీఎం రమేష్ మాట్లాడుతూ డ్వాక్రా సంఘ రైతులకు సాగుకు ప్రోత్సహించాలని దీంతో వారు అధిక లాభాలు పొందుతారని అన్నారు . 37 సెంట్లకు గాను 60 వెదురు మొక్కలు అందజేస్తారని వాటి ద్వారా నాలుగు సంవత్సరాల తర్వాత 30 వేల రూపాయల నుండి లక్ష రూపాయలు వరకు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు శారద, గురువయ్య , రంగయ్య , అకౌంటెంట్ శ్రీదేవి ,మండలంలోని వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# బౌతికకాయానికి నివాళులు

**అర్ధవీడు, పెన్ పవర్ , ఆగష్టు 26**

అర్ధవీడు మండలం అర్ధవీడు గ్రామ పంచాయతీ నందు గత కొంత కాలం గా హరిత రాయబారీగా పనిచేస్తూ ఇటీవల్ల అనారోగ్యం ఈరోజు మరణించిన ఉప్పుతోళ్ల చిన్న రంగయ్య భౌతికకాయాన్ని , ఎంపీడీఓ కే. వీరారాజు , గ్రామ సర్పంచ్ వసంత , పంచాయతీ కార్యదర్శి బి ఏడుకొండలు సందర్శించి పూలమాలతో నివాళులు అర్పించారు. తదుపరి ఉప్పుతోళ్ల చిన్న రంగయ్య గారి భౌతికకాయని తోటీ హరితరాయబారుల సహాయం తో పంచాయతీ రిక్షా పై పంచాయతీ కార్యదర్శి స్మశానం వాటికకు తరలించి కుటుంబ సభ్యులతో కలసి దహనశంస్కారములు నిర్వహించడమైనది.







# మార్కాపురం జిల్లాగా ప్రకటిస్తున్నందుకు దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది

**దర్శి ఆగస్టు 26 పెన్ పవర్**

నియోజకవర్గంలోని ప్రజల శ్రేయస్ కోసం అన్ని పార్టీలు మీడియా ప్రతినిధులు చేయి చేయి కలపాల్సిందే రాష్ట్ర అసంఘటత కార్మికుల మరియు ఉద్యోగుల చైర్మన్ దర్శి నియోజకవర్గం సమన్వయకర్త కైపు వెంకటకృష్ణా రెడ్డి దర్శి నియోజకవర్గంలోనే దరిశి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాలని మార్కాపురం జిల్లాలో కలపడానికి వీల్లేదు మార్కాపురం జిల్లా గా ప్రకటిస్తున్నాదుకు దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది. దర్శి నియోజకవర్గం కూటమి ఇంచార్జీ గొట్టిపాటి లక్ష్మీ గారికి మా విజ్ఞప్తి. దర్శి నియోజకవర్గంలో కూటమి నాయకులు అన్ని గ్రామాల్లోని ప్రజల అభిప్రాయాలను మరియు సంతకాలను సేకరించి ఒక నిర్ణయానికి రావాల్సిందిగా మా మనవి. దర్శి నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో ఉండాలి అని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది దర్శి నియోజకవర్గం లో దొనకొండ మరియు కుర్చేడు దూరం లో మార్కాపురం కి దగ్గర కాబట్టి ఆ రెండు మండలాలు మార్కాపురం లో కలిపిన మిగిలిన మూడు మండలలు ప్రకాశం జిల్లాలోనే ఉంచాలి. నియోజకవర్గం లో కొత్త మండలాలు గా ఏర్పడడానికి పెద్ద గ్రామలే ఉన్నయి. దర్శి మండలం లో చందలూరు గని రాజంపల్లి గానో చుట్టూ పక్కన గ్రామాలు కలుపుకొని మండలం కేంద్రం గా ఏర్పాటు చేయొచ్చు. ముండ్లమూరు మండలం లో ఈదర గని మరేళ్ల నీ గని చుట్టూ పక్కల గ్రామాలు కలుపుకొని మండలం కేంద్రం ఏర్పాటు చేయొచ్చు. తాళ్లూరు మండలం నుంచి బోధుకూరపాడు గని ఈస్ట్ గంగవరం చుట్టూ పక్కల గ్రామాలను కలుపుతూ మండల కేంద్రం గా ఏర్పాటు చేయొచ్చు. ఈ మా విన్నపాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తారని మీడియా ముఖం గా లక్ష్మీ గారి కి తెలియజేస్తాము.



త్వరలో నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలు తిరిగి సంతకాల సేకరణ కోడా చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తునను. ఇది మా మాటే కాదు నియోజకవర్గం లో ప్రజల అందరు కోరుకుంటున్న విషయమే మార్కాపురం జిల్లా లో కలిపే ముందు ప్రజల అభిప్రాయాలు తీసుకోవలసిందే.

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు

## మాధవి ట్రేడర్స్ నందు నాలుగు మెట్రిక్ టన్నులు విలువగల 23700 సీజ్

## వైష్ణవి ట్రేడర్స్ నందు దాదాపు తొమ్మిది లక్షలు విలువ గల ఎరువులు అనుమతి పత్రాలు లేనందున అమ్మకమును నిలుపుదల

**త్రిపురాంతకం పెన్ పవర్ ఆగస్టు 26**

త్రిపురాంతకం మండలంలోని నడిగడ్డ గ్రామంలో కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ప్రకాశం జిల్లా వారి ఆదేశాల మేరకు ఎరువుల దుకాణాలు మీద మండల వ్యవసాయ అధికారి మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఒంగోలు సమక్షంలో ఆఫీసులకు తనిఖీలు చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా నడిగడ్డలో మాధవి ట్రేడర్స నందు సుమారు నాలుగు మెట్రిక్ టన్నులు విలువ గల 23 700 రూపాయలు సీజ్ చేసి 6ఏ కేసు నమోదు చేయడం జరిగింది అలాగే జైష్ణవి ట్రేడర్స్ నందు సుమారు 35 మెట్రిక్ ఎరువులను అనగా దాదాపు తొమ్మిది లక్షలు విలువ గల వివిధ రకముల ఎరువులను అనుమతి పత్రంలో లేనందున అమ్మకమును నిలుపుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ఎరువులు పురుగు మందులు దుకాణం




డీలర్లను హెచ్చరించడం ఏమనగా ఎవరైనా అధిక ధరలకు ఎరువులు విక్రయించిన లేదా కృత్రిమ కొరత ఎరువులు సృష్టించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగినది.ఈ దాడుల్లో




పాల్గొన్నటువంటి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఒంగోలు అధికారులు ఎం రాఘవరావు, సిఐ, డి సి టి ఓ రామారావు , అగ్రికల్చర్ ఆఫీసర్ శివ నాగ ప్రసాద్ , కానిస్టేబుల్ సురేష్ మరియు రవి పాల్గొన్నారు.

# ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ రియాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన దేవకి

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 26**

ప్రజాసేవే పరమావధిగా కష్టపడి పనిచేసే వారికి జనసేన పార్టీలో తప్పక గుర్తింపు ఉంటుందని అఖిల భారత వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు అన్నారు. నిజాయితీ, నిబద్ధత గల నేతలకు సముచిత స్థానం కల్పించడంలో పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఎప్పుడూ ముందుంటారని ఆయన స్పష్టం చేశారు. ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా షేక్ రియాజ్ నియామకమే అందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా నియమితులైన జనసేన నేత షేక్ రియాజ్‌ను అఖిల భారత ఆర్యవైశ్య అన్నదాన సత్ర సముదాయాల కమిటీ చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జనసేన ఆవిర్భావం నుంచి రియాజ్ సుశిక్షితుడైన సైనికుడిలా పని చేస్తున్నట్లు చెప్పారు. అటు



ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కాక ఇటు పార్టీ అభ్యున్నతికి కూడా షేక్ రియాజ్ చేసిన సేవలు నిరుపమానమని కొనియాడారు. పవన్ కల్యాణ్ ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా పని చేయడమే లక్ష్యంగా రియాజ్ ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. ఈక్రమంలో ఎంతో మంది నేతలు, కార్యకర్తలకు ఆయన ఆదర్శంగా నిలిచారని అభినందించారు. ఒక్క మాటలో చెప్పాలంటే కష్టే ఫలి అనే ఆర్యోక్తికి అసలు సిసలు నిర్వచనంలా నిలిచారని ప్రశంసించారు. షేక్ రియాజ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో అఖిల భారత ఆర్యవైశ్య అన్నదాన సత్ర సముదాయాల కమిటీ గౌరవ అధ్యక్షులు సిద్ధ నాగేశ్వరరావు, కనిగిరి పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు, కనిగిరి పట్టణ ఆర్యవైశ్య వాసవి క్లబ్ నాయకులు, కనమర్లపూడి హరి, ముప్పల నాగరాజు, గుర్రం రంగనాథ్, చలువాది సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**

గణపతి బప్పా మోరియా నినాదాలతో ప్రజలందరూ ఉత్సాహంగా వినాయక చవితి వేడుకలకు సన్నద్ధమవుతున్న వేళ, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడు మన జీవితాలలోని ప్రతి బంధకాలను తొలగించి సుఖశాంతులు, ఐశ్వర్యం ప్రసాదించాలని, గణనాథుని ఆశీస్సులతో కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరారు. వినాయక చవితి పండుగ కేవలం ఆనందానికి మాత్రమే కాకుండా, సమాజంలో ఐక్యత, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించే వేదిక కావాలని పట్టణం, గ్రామాల్లో యువత, మహిళలు, వృద్ధులు అందరూ కలసి భక్తిశ్రద్ధలతో పాల్గొని వినాయక చవితిని పండుగను జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

### ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**కందుకూరు, పెన్ పవర్ ఆగస్టు 26**

తూర్పు రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కడా చైర్మన్, ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రకా శం చిత్తూరు నెల్లూరు జిల్లాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందించడం శుభసూచకం అని అన్నారు. ప్రజలు తలపెట్టిన ప్రతి మంచి పనిలో విఘ్నేశ్వరుని ఆశీస్సులతో విజయాలు చేకూరాలని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆకాంక్షించారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

### ఇంటూరి రాజేష్

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**




వినాయక చవితిని పురస్కరించుకుని నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ నియోజకవర్గ ప్రజానీకానికి శు భాకాంక్షలు తెలియజేశారు. విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షాలతో ప్రజలకు ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని రాజేష్ ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. సకల శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే గణనాథున్ని భక్తి శ్రద్ధలతో ఆరాధించాలని సూచించారు. జ్ఞానం, లక్ష్య సాధన, నైతిన విలువలు, ప్రకృతి పరిరక్షణ వంటి సుగుణాలకు వినాయక చవితి పండుగ మనకు నేర్పుతుందని వారు పేర్కొన్నారు. ప్రజలు సుఖ శాంతులతో జీవించేలా, ప్రజలందరికీ ఆ ఏకదంతుని దీవెనలు అందాలని రాజేష్ ఆకాంక్షించారు.

# విద్యాభివృద్ధితోనే సమాజాభివృద్ధి అన్ని విధాలా సాధ్యం

## వివేకానంద విద్యాసంస్థల అధినేత వెంకటేశ్వరరావు స్పష్టం

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 26**

విద్యాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని వివేకానంద విద్యాసంస్థల అధినేత వై వెంకటేశ్వరరావు చెప్పారు. మంగళవారం నాడు స్థానిక వివేకానంద కళాశాల ఆవరణలో జరిగిన ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకల సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా తమ విద్యాసంస్థలు గట్టి కృషి చేస్తున్నాయని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. జీవితంలో ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ అత్యంత కీలకమైంది అన్నారు. ఆ దశలో ఎటువంటి పొరపాట్లు జరిగినా, బంగారపు భవిష్యత్తు అంధకారమవుతుందని వెంకటేశ్వరరావు హెచ్చరించారు. వేడుకల సభకు వివేకానంద విద్యాసంస్థల సహా అధినేత కె.వి.రమణారెడ్డి అధ్యక్షత వహించారు. సభలో గౌరవ సలహాదారులు పి శ్రీనివాసరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుమార్, ఇన్చార్జి మహేష్, ఏ ఓ బండి అశోక్, తదితరులు మాట్లాడారు. అనంతరం రాష్ట్రస్థాయిలో ర్యాంకులను సాధించిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి.




# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

## ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 26**

వినాయక చవితి వేడుకను పురస్కరించుకొని మంగళవారం నాడు దాతల సహకారంతో తయారు చేయించిన మట్టి విగ్రహాలను భకులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి పాల్గొని విగ్రహాల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. ప్రతి పూజకు ముందు విఘ్నానాడుని పూజించటం మన సంప్రదాయమని. మట్టి వినాయకుని పూజించడం అంటే ప్రకృతి ని ఆరాధించటమే నన్నారు. భాద్రపద మాసంలో చవితి నాడు వినాయకుని జన్మించిన సందర్భంగా ఆయన్ను పూజించటం మన ఆచారం అన్నారు. ఈ ఏడాది ఈ పర్వదినాన్ని వర్షాలు కూడా సమృద్ధిగా కురిసి జలాశయాలన్ని జలకళ సంతరించుకిన్నాయన్నారు . గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు కృష్ణకిశోర్ శుభాకాంక్షలు తెలిపారు మట్టి వినాయకుల తయారు చేసేందుకు సహకరించిన దాతలను ఆయన అభినందించారు. ఈసందర్భంగా కృష్ణ కిశోర్ ను దుశ్శాలువా తో సత్కరించారు నిర్వాహకులు. మరో సారి ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం మంగళవారం రేడియో బావిసెంటర్ నందు గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నందు నిర్వహించారు.

# ఎరువుల దుఖాణాలు తనిఖీ





**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 26**

కొనకనమిట్ల మండల పరిధిలో ఎరువుల షాపులపై అధికారులు ఉక్కుపాదం మోపారు. పెదారికట్ల,ఎదురాళ్లపాడు గ్రామాల్లో మంగళవారం జరిగిన ఆకస్మిక తనిఖీల్లో పెద్ద ఎత్తున అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఈ తనిఖీల్లో దర్శి వ్యవసాయ సహాయకులు కే.బాలాజీ నాయక్, తహసీల్దార్ సురేష్,ఏఎస్ఐ ముళ్ల మహమ్మద్,వ్యవసాయ అధికారి ప్రకాశ్ రావు పాల్గొన్నారు.ముందుగా ఆయా షాపుల్లో బిల్లు పుస్తకాలు,దస్త్రాలను పరిశీలించారు.అనంతరం పెదారికట్ల గ్రామంలోని శ్రీ భాగ్యలక్ష్మి ట్రెడర్స్ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన ఎరువులను అధికారులు గుర్తించి రూ.2,67,800 విలువ గల సల్ఫేట్,పొటాష్ ఎరువులను సీజ్ చేశారు.మందుల షాపుల యజమానులు ఎవరైనా ఇలాంటి అక్రమాలు చేస్తే లైసెన్సులు రద్దు చేసి,క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం అని స్పష్టం చేశారు. వ్యాపారులు బిల్ బుక్స్,రికార్డులు అప్డేట్ చేసుకోవాలని, ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు అని అన్నారు.రైతులను మోసం చేసే వ్యాపారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# ఎరువు దుకాణాలు ఆకస్మిక తనిఖీ





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు 26**

మార్కాపురం మండలంలో ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయి, తహసిల్దార్ చిరంజీవి అకస్మిక తనిఖీలు చేశారు. గాయత్రి ట్రేడర్స్, సాయి భాగ్య లక్ష్మి ట్రేడర్స్ లో 22,7493 ఓ ఫామ్ లేకపోవడంతో ఎరువుల అమ్మకాలము ఆపాలని సూచించారు. దుఖాణాల్లో ప్రస్తుతం ఉన్న ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్కులను పరిశీలించారు. అనంతరం రికార్డులు పక్కగా వుంచుకోవాలని ఆదేశించారు. డీలర్లు ఎప్పటికప్పుడు రికార్డులు అప్డేట్గా వుంచుకోవాల న్నారు. స్టాకు, సేల్స్ మధ్య వ్యత్యాసాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎరువులు రైతులకు విస్తీర్ణం ప్రకారం అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన అధికారులు



**తర్లుపాడు పెన్ పవర్ ఆగస్టు 26**

తర్లుపాడు లోని శ్రీ లక్ష్మీ సాయి ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని తర్లుపాడు మండల తహసీల్దార్ కిషోర్ కుమార్, మండల వ్యవసాయ అధికారి పి జోష్నాదేవి లు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. యూరియా నిల్వలను పరిశీలించారు. యూరియా 36ఏం.టి రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎమ్మార్పీ ధర కు మించి అమ్మితే చర్యలు ఉంటాయని తెలిపారు. స్టాక్ నిల్వలు, స్టాక్ బోర్డు లో ప్రతి రోజు అప్డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావు

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం ఆగస్టు 26**

యావత్ ప్రజానికం.. కూటమి శ్రేణులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావు చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ గణపతి నవరాత్ర మహోత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో అందరూ క్షేమంగా ఉండాలని గణనాథుడిని వేడుకుంటున్నా నన్నారు. కూటమి ప్రభుత్వం, ప్రజానికం మంచి కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టే పనులకి విఘ్నాలు తొలగి, దిగ్విజయం అయ్యేందుకు ప్రధమ పూజ్యుడు వినాయకుడు ఆశీస్సులు అందించాలని ఆయన ఆకాంక్షించారు. తొలి పూజ అందుకునే ఆ గణనాథుడు దయతో అందరికీ శుభం కలిగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నవరాత్రులన్నీ రోజులు వినాయక మండపాలు కళకళలాడాలన్నారు. విఘ్నాలను అధిగమించి, రాష్ట్రం పురోగమనం సాధిస్తుందని ఆకాంక్షించారు.



## ఆక్స్ ఫర్డ్‌లో ముందస్తు వినాయక చవితి వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**

పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు నందు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో మంగళవారం ముందస్తుగా వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు భక్తి,శ్రద్ధలతో గణపతి కి పూజలు చేసారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ.. విద్యార్థినీ, విద్యార్థులు చిన్నతనం నుంచే ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని, భక్తిశ్రద్ధలతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ కుల, మత,జాతి భేదాలు మరచి పండుగను శుభప్రదంగా జరుపుకోవాలని ఆకాంక్షించి అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి






**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26:**

నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన నెల్లూరు పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశం లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి,పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా సహచర శాసనసభ్యులు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న పార్టీ కోసం కష్టపడిన నాయకులు కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అలాగే పదవులు కూడా పార్టీ కోసం పనిచేసిన వారికి దక్కుతాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నుండి వచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

### మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**

కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని రక్షించాలి అని సూచించారు. భక్తి, ఐకమత్యం, శుభకార్యాల ఆరంభానికి ప్రతీక అయిన శ్రీ విఘ్నేశ్వరుని పూజ ఆచారము మన సనాతన సంప్రదాయం ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా గణపతి బప్పను మన ఇళ్లలో ఆహ్వానించి, సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందించుకోవడం మన సంస్కృతిలోని విశిష్టత అని అన్నారు.మనం చేసే ప్రతీ మంచి పనికి గణేశుని ఆశీస్సులు అవసరం అని అన్నారు. వినాయక చవితి



పర్వదినం సందర్భంగా గణపతి బప్ప తన ఆశీస్సులతో మీ అందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని హృదయ పూర్వకంగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ పవిత్ర దినం మన జీవితాల్లో శుభకార్యాలు సాఫల్యవంతం చేయాలని, ప్రతి కుటుంబంలో సంతోషం నిండాలని మహీధర్ రెడ్డి ఆకాంక్షించారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత సులభతరం

### స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి -సబ్ కలెక్టర్ హిమ వంశీ













**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**

రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. పట్టణంలోని ఒకటో వార్డు ఏకలవ్య నగర్ లో మంగళవారం ఉదయం సబ్ కలెక్టర్ దామెర హిమ వంశి తో కలిసి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్మార్ట్ రేషన్ కార్డులను ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి సబ్ కలెక్టర్ కి స్థానికులు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు పుస్తక రూపంలో ఉన్న రేషన్ కార్డుల స్థానంలో ఆధునిక టెక్నాలజీతో కూడిన స్మార్ట్ కార్డులు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. బోగస్ రేషన్ కార్డులు ఏరివేసేందుకు స్మార్ట్ కార్డులు ఉపయోగపడతాయని తెలిపారు. కొత్తగా మంజూరైన కార్డులు ద్వారా సెప్టెంబర్ నెల నుంచి కిరాణా సరుకులన్నీ తీసుకోవచ్చునని తెలిపారు. ఎవరైనా రేషన్ కార్డు పొందకపోతే వారు సచివాలయంలో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని , నిజంగా అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా రేషన్ కార్డులు అందేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం లో రేషన్ కార్డులపై పార్టీ నాయకుల బొమ్మలు ఉండేవని కానీ ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందిస్తున్న స్మార్ట్ కార్డులో కేవలం ప్రభుత్వ లోగో ముద్రించిందని తెలిపారు.గత ఎన్నికల సమయంలో ఏకలవ్య నగర్ లో ఇంటింటికి తిరుగుతున్నప్పుడు ఇక్కడ ఉన్న ఎస్టీలు గత ప్రభుత్వంలో స్మశానానికి కూడా కనీసం దారి లేదని తెలపగా, అధికారంలోకి రాగానే వారి స్మశానానికి నూతన రోడ్డు నిర్మాణము మరియు మంచినీటి కొరకు పబ్లిక్ కుళాయిలను ఏర్పాటు చేశామని, వర్షాకాలంలో ఎదురయ్యే డ్రైనేజ్ సమస్యను కూడా పరిష్కరించామని తెలిపారు. అదేవిధంగా అనేకమందికి ఆధార్ కార్డులు లేవని తెలుసుకుని, ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి తద్వారా ఆధార్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర యువ నాయకులు నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి మరియు సంక్షేమంలో దూసుకుపోతుందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రస్తుతం పంపిణీ చేస్తున్న స్మార్ట్ కార్డులను ఉచిత బస్సు ప్రయాణంలో గుర్తింపు కార్డుగా మహిళలు ఉపయోగించుకోవచ్చునని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, ఎమ్మార్వో లావణ్య, పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ వార్డు అధ్యక్షుడు పొడపాటి మాధవ, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, అల్లం వెంకటేశ్వర్లు,గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, పులి నాగరాజు, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, కూనం నరేంద్ర, బెజవాడ ప్రసాద్, రెబ్బవరపు మాల్యాద్రి, కల్లూరి శైలజ, చుండూరి శ్రీనివాసులు, షేక్ సలాం, సవిడిబోయిన వెంకటకృష్ణ, షేక్ రూబీ, భవనాసి వెంకటేశ్వర్లు, మురారిశెట్టి సుదీర్, చక్క కేశవ, అన్ని వార్డు అధ్యక్షులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సంస్కృతి స్కూల్ లో ముందస్తు గణేష్ చతుర్థీ వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**

పట్టణంలోని గుర్రంవారి పాలెంలోని శ్రీ సంస్కృతి స్కూల్ లో ముందస్తు గా వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థినీ విద్యార్థులు మట్టితో వినాయకుని ప్రతిమను తయారు చేసి వినాయకునికి కుడుములు, పూలు, పండ్లు, పత్రిలు సమర్పించి విఘ్నాలు కలగకుండా జ్ఞానాన్ని మరియు సంపదలను ఇవ్వాలని వినాయకుని ప్రతిమకు పూజలు చేశారు. అనంతరం వినాయక చవితి విశిష్టతను గురించి ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినాయకుడు శివుడు పార్వతీ వేషధారణలో చూసి సాక్షాత్తు ఆ గణేశుడే దివి నుండి భువికి దిగి వచ్చినట్లుగా పిల్లలు అనుభూతి పొందారు. తదనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పిల్లలకు ఉండ్రాళ్ళు,పండ్లు,పలహారాలు, పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులను కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా భారతీయ సంస్కృతి సంప్రదాయ విలువలు సనాతన ధర్మాన్ని బోధించడంలో శ్రీ సంస్కృతి స్కూల్ కృషి చేస్తుందని పార్వతి పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితి జరుపుకుంటారని ప్రతి ఒక్కరూ మట్టితో వినాయక ప్రతిమను తయారు చేసుకొని పండుగను జరుపుకోవాలని కోరుకుంటూ తల్లిదండ్రులకు విద్యార్థులకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధించాలని కోరుకుంటూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం సురేంద్ర కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి అకడమిక్ -కో-ఆర్డినేటర్ శకుంతల, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కరేడు భూసేకరణలో మరో ముందడుగు

### 81 మంది రైతులకు రూ.26.17 కోట్లు చెల్లింపు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**

కరేడు ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణలో మరో ముందడుగు పడింది. భూసేకరణకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అంగీకార పత్రాలను అందించిన 81 మంది రైతులకు సంబంధించిన భూములకు రూ.26.17 కోట్లు నష్టపరిహారాన్ని జిల్లా కలెక్టర్ విడుదల చేసారు. ఎకరానికి రూ.20 లక్షల చొప్పున( ఉద్యాన పంటలకు అదనంగా) ఒకేసారి మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమచేసారు.. మరో 80 ఎకరాల భూములకు సంబంధించిన పరిహారం పది రోజుల్లో రైతులకు చెల్లించనున్నారు.చెల్లింపుల ప్రక్రియ పూర్తిస్థాయిలో మొదలయ్యిందని, ఇకపై ప్రతి వారం క్రమ పద్ధతిలో భూములు ఇచ్చేందుకు అంగీకార పత్రాలు ఇచ్చిన రైతులకు పది రోజుల్లో వారి ఖాతాల్లో నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే ఇప్పటికే సుమారుగా వెయ్యి ఎకరాలకు పైగా రైతులు తమ అంగీకార పత్రాలకు సమర్పించారని వారికి సంబంధించిన భూముల సర్వే త్వరితగతిన చేపట్టామని, పూర్తయిన వెంటనే పరిహారం చెల్లింపు ప్రక్రియ ప్రాసెస్ జరుగుతుందని స్పష్టం చేసారు. మొదటి విడతలో 7గురు రైతులకు సంబంధించిన 12.68 ఎకరాలకు రూ.2.65 కోట్లు ఇప్పటికే చెల్లించారు.భూసేకరణ విషయంపై మొదట్లో గ్రామంలో రైతుల నుంచి ఆందోళన వ్యక్తమయ్యింది. కొందరు ఉద్దేశ్య పూర్వకంగా అపోహలు సృష్టిస్తూ రైతాంగాన్ని తప్పుదోవ పట్టించేందుకు విఫలయత్నం చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై జిల్లా యంత్రాంగం అప్రమత్తమై, జిల్లా కలెక్టర్ ఆనంద్ నేరుగా గ్రామాన్ని సందర్శించి స్థానిక రైతుల, ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకున్నారు.. పరిహారం విషయంలో రైతుల నుంచి వచ్చిన అభ్యర్థనల నేపథ్యంలో జిల్లా సంప్రదింపుల కమిటీలో సుదీర్ఘంగా చర్చించారు.. ప్రభుత్వం నిర్ణయం మేరకు నిబంధనల ప్రకారం ప్రతి ఏకరాకు రూ.12.5 లక్షలు చెల్లించాల్సిన మొత్తాన్ని రైతుల కోరిక మేరకు రూ.20 లక్షలకు పెంచారు.. కమిటీలో జిల్లా కలెక్టర్ ఆనంద్ , కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు , కరేడు గ్రామాల రైతులు పాల్గొన్నారు. భారీ మొత్తం నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రైతులు స్వచ్ఛందంగా తమ భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. గత నెల రోజుల్లో సుమారు వెయ్యి ఎకరాల భూములకు సంబంధించిన రైతులు అంగీకార పత్రాలను అందించారు. వీరికి సంబంధించిన చెల్లింపుల ప్రక్రియ సాగుతోంది. అంగీకార పత్రాలను అందించిన భూములకు సంబంధించిన డాక్యుమెంట్ వెరిఫికేషన్ , భూముల సర్వేతో పాటు పండ్ల తోటలు, బావులు, ఇతరత్రా కట్టడాలను క్షేత్రస్థాయిలో సర్వే చేసి చెల్లింపు చేయనున్నారు.. తద్వారా రైతులకు అందాల్సిన ప్రతి రూపాయి దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని భూసేకరణ అధికారులు తెలిపారు.


## వినాయకచవితి పండుగ శుభాకాంక్షలు

### ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26:**



ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో వినాయకచవితి పండుగను జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మీరు చేయదలచు కున్న కార్యక్రమాలలో ఏవిధమైన విఘ్నాలు లేకుండా ఆ విఘ్నేశ్వరుని కటాక్షం అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ అందరికీ ఎమ్మెల్సీ బాపట్ల పార్లమెంట్ వైకాపా పరిశీలకులు తూమాటి మాధవరావు వినాయకచవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

### బుర్రా మధుసూదన్ గారు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**

వినాయకుడు గజాననుడు విఘ్నేశ్వరుడు పార్వతీ పుత్రుడు ఏకదంతుడు గణేష్ మహారాజ్ పుట్టినరోజు పండుగ వినాయక చవితి జ్ఞానానికి శ్రేయస్సుకు ప్రతీక మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. నవరాత్రులలో ప్రతిరోజు వినాయకుడిని ఆరాధిస్తూ వేద శ్లోకాలు ప్రార్థనలు పూజలు భక్తిశ్రద్ధలతో గణేష్ పూజ చేసి ప్రజలంతా విఘ్నాలు తొలగించుకుని శుభములు అందుకోవాలని అన్నారు. కుల మత జాతి భేదాలు మరిచి పండుగ శుభప్రదంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలనే ఆకాంక్షించారు. నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో భక్తులంతా తగిన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పాల్గొనాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు బుర్రా తెలియజేశారు.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# కుందేరు వాగు వాస్తవ భౌగోళిక స్థితిగతులపై నివేదిక సిద్ధం చేయండి

## కుందేరు ఆధునికీకరణకు ప్రత్యేక ప్రణాళిక – ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య.

## వివిధశాఖల అధికారులతో కుందేరు వాస్తవ స్థితిగతులపై సమీక్ష.





**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 26**

చీరాల,వేటపాలెం ప్రాంతాల అనుసంధానంగా ప్రవహిస్తున్న కుందేరు వాగు ఆధునీకరణ పై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలిపారు.చీరాల పట్టణంలోని రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో చీరాల ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు అద్యక్షతన కుందేరు ఆధునికీకరణ,వాస్తవ భౌగోళిక పరిస్థితులపై ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో కుందేరు వాస్తవ స్థితిగతులపై అధికారులతో ఎమ్మెల్యే కొండయ్య సుదీర్ఘంగా చర్చించారు .ఈక్రమంలోనే కుందేరు భౌగోళిక స్థితిగతులపై నివేదిక సిద్ధం చేయాలనీ అధికారులను అయన ఆదేశించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ సహజసిద్ధంగా ఏర్పడిన కుద్రు కాలువ ఒక్కనొక సమయంలో నియెజకవర్గ ప్రజలతో పాటుగా జిల్లాలోని అనేక ప్రాంతాల ప్రజలకు రైతులకు ఎంతో ఉపయెగకరంగా వుండేదన్నారు .కాలక్రమేపి అనేక ప్రాంతాలలో కుందేరు ను అసంబద్ధంగా పూడ్చివేయడం ,ఆక్రమణలు చేయడం ,వ్యర్ధాలు వేయడం వంటి అనేక కారణాల వల్లనా కుందేరు తన సహజసిద్ధమైన ఔనత్యాన్ని, ఉనికి కోల్పోయిందన్నారు .ఫలితంగా మురికి కూపంగా మారిపోయిందన్నారు .గతంలో అనేక వరదలు ,బారి వర్షాల నుంచి మన ప్రాంత ప్రజలను కాపాడిన చరిత్ర కుందేరుకుందన్నారు .అయితే నాటి పరిస్థితులకు బిన్నంగా నేడు కుందేరు వాగుందన్నారు .ముఖ్యంగా ఈపూరుపాలెం పాలెం స్ట్రయిట్ కట్ ,వేటపాలెం స్ట్రయిట్ కట్ కాలువల వద్ద కుందేరు వాగును పూర్తిగా మూసివేశారన్నారు .తద్వారా కుందేరు లో నీటి ప్రవాహం లేక ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయి ,,అపరిశుభ్రంగా మారిందన్నారు .ఈక్రమంలోనే కుందేరు కాలువను తిరిగి ప్రజాప్రయెజనార్థం తీర్చిదిద్దాలనే ఉదేశ్యంతో ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో కుందేరు అంశం పై చర్చించామన్నారు.ఈనేపథ్యంలోనే అధికారులతో మొదటిగా సమీక్ష నిర్వహించామని ,,సమావేశంలో అధికారులకు నియెజకవర్గంలోని కుందేరు వాగు వాస్తవ పరిస్థితులు ,నేటి భౌగోళిక హద్దులు,ఆక్రమణలు ,ఆధునికీకరణకు చేపట్టాల్సిన అంశాలతో ఓనివేదిక సిద్ధం చేయాలనీ ఆదేశించామన్నారు.తద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,,,కుందేరును అన్ని విధాలా అభింవృద్ధి చేసి ,,ప్రజలకు అన్ని విధాలా అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రస్తుతం అధికారులతో మొదటి సమావేశం మాత్రమై నిర్వహించామని ,,, మరో రెండు సమావేశాలు అనంతరం పూర్తి నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతామని స్పష్టం చేశారు . ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర పూజకు సిద్ధమైన పూజా సామాగ్రి





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 26**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ప్రధాన కోడళ్ళలో విగ్నేశ్వర పూజ సామాను పత్రి అమ్మకానికి సిద్ధంగా ఏర్పాటు చేశారు. మెయిన్ బస్టాండ్ సెంటర్,రథం సెంటర్, కూరగాయల మార్కెట్, చావాలి బస్టాండ్ సెంటర్ అద్దేపల్లి మసీదు వద్ద,లంక గ్రామాల నుండి రైతులు తెచ్చిన మామిడి,ఉసిరి, మారేడు,నేరేడు, నెలవంక, దుర్గార,చంగల్వ తదితర పత్రి సిద్ధం చేసి అమ్మకానికి ఉంచారు.వినాయక చవితి పత్రి తో, స్వామివారి ప్రతిమలతో వీధులన్నీ కళకళలాడాయి. విఘ్నేశ్వరుని నవరాత్రుల పూజల విశిష్టతల ఆధారంగా,పత్రి యొక్క ప్రాముఖ్యత ఆధారంగా భక్తులు, కొనుగోలు దారులతో వీధులన్నీ కిక్కిరిశాయి దీంతో భట్టిప్రోలు గ్రామంలోని వీధులన్నీ సందడి నెలకొంది.

# విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలకు శుభం కలగాలి : ప్రత్తిపాటి

**పార్వతీసుతుని పూజావిధానంలో ఎన్నో ఆరోగ్య రహస్యాలు.**

**పర్యావరణహిత వినాయకుని పూజించి ప్రజలకు ఇబ్బందిలేకుండా పండుగ జరుపుకుందాం. : మాజీమంత్రి ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 26:**

గణనాథుడు, పార్వతీపుత్రుడు, విఘ్నాలను హరించే విఘ్నేశ్వరుని అనుగ్రహం...చల్లని చూపులతో ప్రజలకు శుభం కలగాలి. వినాయక చవితి పర్వదినం మనందరికీ సుదినం. ఏడాదిలో అతి ప్రధాన పండుగైన వినాయక చవితిని ప్రజలందరూ పర్యావరణ హితంగా జరుపుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆశిస్తున్నాను. పాలవెల్లితో అలంకరించిన పార్వతీసుతుని పూజావిధానంలో ఎన్నో ఆరోగ్య రహస్యాలున్నాయి. ఔషధ గుణాలున్న పత్రాలతో సంకట హర మూర్తిని పూజించడం వల్ల ఆరోగ్యంతో పాటు, ఐశ్వర్య సిద్ధి.. ఆయురారోగ్యాలు కలుగుతాయి. గణేశుని మండపాలకు ఉచిత విద్యుత్ అందచేయాలన్న కూటమిప్రభుత్వ నిర్ణయంతో వినాయకుని మందిరాలతో పాటు, ఊరూరా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహా పందిళ్లు, చుట్టుపక్కల పరిసరాలు విద్యుత్ వెలుగులతో కళకళలాడుతాయి. శ్రుతిమించిన ధ్వని కాలుష్యం, బాణసంచా కాల్పులతో ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, నియమనిష్ఠలతో లంబోదరుని పూజించి, తాము చేపట్టే ప్రతి కార్యంలో విజయం సాధించాలని ఆ గణేశుని ప్రార్థిస్తూ,నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులకు, అభిమానులకు భక్తిపూర్వక వినాయకచతుర్థి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలియచేశారు.

# ప్లాస్టిక్ వాడకంపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 26:**

చిలకలూరిపేట: పట్టణంలోని రైతు బజార్లో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకాన్ని నివారించడానికి మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ రావు, రైతు బజార్ ఈవో షేక్ కాజాతో పాటు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.పట్టణంలోని షాపుల్లో తనిఖీలు నిర్వహించి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తున్న వ్యాపారులకు జరిమానా విధించారు.శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ రావు మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడే వారిపై తనిఖీలు కొనసాగిస్తామని, వారికి జరిమానా విధిస్తామని తెలిపారు. అంతేకాకుండా, దుకాణదారులు కొనుగోలుదారులకు జనపనారతో చేసిన జ్యూట్ బ్యాగులను అమ్మాలని, అలాగే కొనుగోలుదారులు తమ ఇంటి నుంచి చేతి సంచులను తెచ్చుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.ఈ డ్రైవ్ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో ఒక భాగం. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణానికి మేలు చేసే ప్రత్యామ్నాయాలను వాడాలని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.

## గణపతి నవరాత్రోత్సవాలు

# సంతోషంగా జరుపుకోవాలి

**విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం –ఉత్సవాలను రాజకీయాలకతీతంగా జరపాలి**

**శాంతియుతంగా భక్తి భావంతో నిర్వహించాలి**

**ప్రగతి సారధిసీఎం చంద్రబాబు సారధ్యంలో అభివృద్ధి సంక్షేమం**

**ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు –ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 26:**

విజయ గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరూ ఐక్యమత్యంతో ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు ఆయన వినాయక చతుర్థి పండుగ శు భాకాంక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం, విజయానికి ప్రతీక అని గణపతి ఆశీస్సులతో ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలన్నారు.సమాజంలో ఐక్యత, సౌభ్రాత్రుత్వం, సమగ్ర అభివృద్ధి నెలకొనేలా ఈ పండుగ తోడ్పడాలన్నారు. గణేష్ ని ఆశీస్సులతో అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంపదను నింపాలని ఆకాంక్షించారు. గణేష్ చతుర్థి సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతలకు ప్రతీక అన్నారు. ప్రతి వాడలో ప్రతి గడపలో ప్రతి వీధిలో పండుగ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ప్రగతి సారధి ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తూ, ప్రజలకు సంక్షేమానికి బాటలు వేస్తుందన్నారు. ప్రతి రైతు, ప్రతి కూలీ, ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా ప్రభుత్వం అద్భుత రూపకల్పనలతో అభివృద్ధి దిశగా కృషి చేస్తోందన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం గణపతి నిమజ్జనాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించటం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. ప్రజలు సంతోషం, శాంతి, అభివృద్ధి, ఐశ్వర్యాలతో నిండిన కొత్త ఆరంభాలు సాధించాలని, విఘ్నేశ్వరుడు అందరికీ శక్తి, ధైర్యం ప్రసాదించాలని వేడుకున్నారు.వినాయక చవితి వేడుకలను రాజకీయాలకతీతంగా భక్తి భావంతో ఐక్యతతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# విఘ్నాలు తొలగి, విజయాలు దరిచేరి,ప్రజలందరికీ సకల శుభాలు కలగాలి

**ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన,గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కటకం అంకారావు**



**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు::26**

సర్వ విఘ్నాలను అధిగమించి, జయమును కలిగించే వినాయకుడి ఆశీర్వాదములతో అన్ని రంగాలలోను ముందుండాలని, సంపూర్ణ ఆరోగ్యముతో జీవించాలని,జనసేన పార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు అకాంక్షించారు. కూటమి నాయకులకు,వీర మహిళలకు, ప్రజలకు ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల సహకారంతో,కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తూ,వారి అభిమానాన్ని చూరగొంటుందని చెప్పారు.ఇచ్చిన ప్రతి హామీను నెరవేరుస్తూ,ప్రతి పేదవాడి కుటుంబాల్లో ఆనందం నింపుతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకు పైగా వినాయక ఉత్సవ మండపాలకు,ఉచిత విద్యుత్ అందించటంతో పాటు,రానున్న దసరా సందర్భంగా కూడా ఉచిత విద్యుత్ అందజేయనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కుదేలైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను,ఏడాది పాలనలోనే చక్కదిద్ది,ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని,అంకారావు వెల్లడించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును బాధ్యతగా తీసుకొని,గత తప్పిదాలను సరిచేస్తూ,భావి తరాలకు బంగారు భవిష్యత్తు అందించేలా,ఉమ్మడి ప్రణాళికతో, రాజకీయాలకు అతీతంగా ఆంధ్రప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజా పరిపాలనను అందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు నమ్మకంతో గెలిపిస్తే,కూటమి ప్రభుత్వం ప్రజాసేవతో ఆ ఋణం తీర్చుకుంటుందన్నారు.ఏడాది పాలనలోనే,ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలందరికీ తెలుసని, రానున్న కాలంలో కూటమిప్రభుత్వం అభివృద్ధివైపు పరుగులు తీస్తూ,నవ్యఆంధ్రదిశగా ముందుకువెళు తుందన్నారు.ఉప ముఖ్యమంత్రిగా,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో కొత్త వెలుగులు వచ్చాయని తెలిపారు.గ్రామాలు అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలన్న,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆ దిశగా వేసిన అడుగులు సత్ఫలితాలు ఇచ్చాయని పేర్కొన్నారు. గౌరవ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గారి నేతృత్వంలో గురజాల నియోజకవర్గంలో ఏటువంటి విభేదాలు లేకుండా, కలిసి పని చేస్తూ,నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి, ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని,విజయాలు సిద్ధించాలని అంకారావు ఆకాంక్షించారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పాటుపడాలి : ఎమ్మెల్యే






**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 26**

చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య . ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కమిటీ , పార్లమెంట్ కమిటీ మండల గ్రామ కమిటీ అనుబంధ కమిటీలు ఎంపిక క్షేత్రస్థాయిలో పార్టీ నేతలతో చర్చించి పార్టీ నాయకులు కార్యకర్త అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం జరిగింది. పార్టీ కోసం క్రమశిక్షణ అంకితభావంతో పనిచేసే నాయకులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గ్రామ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం..



**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 26**

మట్టిగణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా పట్టణంలో జనసేన పార్టీ ఆద్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులు కాలుష్యానికి గురవుతున్నాయని, ఈ సారి మట్టి గణపతులను ఉపయోగించి పండుగ జరుపుకోవాలని అన్నారు. “మన సంప్రదాయ పండుగలను పర్యావరణ హితంగా చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని మట్టి గణపతుల ద్వారా సముద్రాలు, చెరువులు, బావులు కాలుష్యానికి గురి కావన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణం అందించడమే జనసేన లక్ష్యమని పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు తామంతా పనిచేస్తున్నమన్నారు . ఈ కార్యక్రమంలో ఆంధ్ర సెంట్రల్ జోన్ కమిటీ సభ్యులు తోట రాజ్ కుమార్ , యువ నాయకులు అశోక్ కుమార్ పాలవలస శ్రీనివాస్, కడలి లక్ష్మణ్, రాధా రంగా మిత్రమండలి బాపట్ల జిల్లా అధ్యక్షుడు గోకుల్ కిరణ్ బాబు, లక్కాకుల నాగేశ్వరరావు, ఏరియా హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యురాలు లక్కాకుల లక్ష్మి మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సైనికుడు ఎనుముల వెంకటేశ్వరరావు పార్థీవ దేహానికి ఘన నివాళులు...రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 26:**

బాపట్ల జిల్లా నందిరాజు తోట గ్రామంలో స్వర్గస్తులైన ఎనుముల వెంకటేశ్వరరావు పార్థీవ దేహం పై మాజీ సైనికుల తో కలిసి మువ్వన్నెల జాతీయ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి గౌరవ వందనం చేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. స్వర్గీయ మాజీ సైనికులు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియ జేసి, ఎలాంటి అవసరం ఉన్నా సంప్రదిస్తే అన్ని వేళలా అండగా ఉంటాము అని భరోసా ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర. నివాళులు అర్పించిన వారిలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ పీటా సారధి, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు ఎం ఏడుకొండపరావు, కె ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్, డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు, బాలా వెంకట కృష్ణా రెడ్డి, బోలగాని శ్రీనివాసరావు మొదలగు వారు పాల్గొన్నారు.

# కష్టపడి చదువు తల్లి






**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 26**

తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చి ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజంలో గుర్తింపు పొందే విధంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదిమందికి సేవ చేసే విధంగా ముందుకు నడవాలి. చదువు కష్టంగా ఉన్న ఇష్టంగా చదువుకుని ఒక ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్,డాక్టర్లుగా, ఇంజనీర్లుగా , శాస్త్రవేత్తలుగా బాధ్యతలు చేపట్టి సమాజాన్ని అభివృద్ధి చేసే విధంగా ముందుకు నడవాలి తల్లి అంటూ యాజలీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీతో బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి ముచ్చటించారు. విద్యార్థులతో కలెక్టర్ తో పాటు ఆర్డిఓ గ్లోరియా భోజనం చేశారు. నేటి బాలలే రేపటి పౌరులని మీ ఆలోచనలు మీ విధివిధానాలతోనే దేశ భవిష్యత్తు ఆదరి పడి ఉందని విద్యార్థులకు సూచించారు. తాను కూడా కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చానని మీరు కూడా కష్టపడి చదివి మంచి ఉన్నత స్థానాలు అధిరోహించాలని విద్యార్థులను ఆశీర్వదించారు.

# మదర్ థెరిస్సా సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం

**ఎమ్మెల్యే మద్దూరి మాల కొండయ్య**



**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 26**

మధర్ థెరిస్సా 115వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆమె తన జీవితమంతా పేదల, అనారోగ్యంతో బాధపడుతున్నవారి సేవకే అంకితం చేశారన్నారు. ఆమె స్థాపించిన మిషనరీస్ ఆఫ్ చారిటీ ద్వారా వేలాది నిరుపేదలకు ఆదరణ లభించిందన్నారు. భారతదేశంలో ఆమెను “మానవతాతల్లి”గా గౌరవించారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలు జగన్ కు లేవు: ప్రత్తిపాటి

జగన్ కు తెలిసింది దురాలోచనలు.. విధ్వంసం..విషప్రచారమే.

పదవులు పొందిన వారు, ప్రజలతో సేవా.. గౌరవభావాలతో వ్యవహరించి పార్టీ ప్రతిష్ఠ పెంచాలి.

రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని కీలక పదవుల భర్తీపై పార్టీశ్రేణులు త్రిసభ్య కమిటీ ఎదుట వెల్లడించిన అభిప్రాయాలను అధిష్టానానికి తెలియచేస్తాం.

పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశానంతరం మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 26:**

చిలకలూరిపేట: రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సహా.. అనుబంధ సంఘాలు, ఇతర కీలక పదవుల భర్తీపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకోవడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పార్టీ అధినాయకత్వం నియమించిన త్రిసభ్య కమిటీలో సభ్యులైన మంత్రి కొలుసు పార్థసారథి, సీనియర్ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, తాను నేడు స్థానిక పార్టీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులతో కీలక సమావేశం నిర్వహించామని, వినాయక చవితి తర్వాత పార్టీ అధిష్టానం తన నిర్ణయాలు వెలువరిస్తుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశానంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. 17 అనుబంధ సంఘాలు, 54 కులసంఘాలకు నూతననియామకాలు ఉంటాయన్నారు. పార్టీకోసం కష్టపడినవారికి న్యాయం చేస్తూ, పదవులకు వన్నెతెచ్చేవారిని, పార్టీ గౌరవం పెంచి, ప్రజలతో సేవాభావంతో వ్యవహరించి పార్టీ ప్రతిష్ఠ పెంచేవారికే పదవుల్లో తగిన ప్రాధాన్యత ఉంటుందని ప్రత్తిపాటి తెలిపారు.

**ప్రభుత్వపథకాలపై ప్రజల్లో దురభిప్రాయం కలిగించాలన్నదే జగన్ ఆలోచన**

జగన్ అధికారంలోకి వస్తూనే ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించే ప్రజావేదికను కూల్చేసి, విధ్వంసపాలనకు శ్రీకారం చుట్టాడు. తన అనాలోచిత విధానాలతో రాష్ట్రాన్ని కోలుకోలేనివిధంగా దెబ్బతీశాడు. ఇప్పుడేమో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై దుష్ప్రచారం చేస్తూ, ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో దురభిప్రాయం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన వారిలో ఏ మాజీ ముఖ్యమంత్రి ప్రవర్తించని విధంగా జగన్ తీరు ఉందన్నారు. దురాలోచనలతో, విధ్వంసం, విషప్రచారం చేయాలనుకునే మాజీ ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో ఉండరని, ఆయన ఆలోచనలన్నీ ప్రజావ్యతిరేకంగానే ఉంటాయని ప్రత్తిపాటి తెలిపారు. ఒక రాజకీయ నాయకుడికి, రాజకీయ పార్టీని నడిపించే వ్యక్తికి ఉండాల్సిన ఒక్క లక్షణం కూడా జగన్ కు లేదని మాజీమంత్రి తేల్చిచెప్పారు.

**మోదీ, పవన్ కల్యాణ్ లు చంద్రబాబుకు అండగా ఉండి రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తుంటే, జగన్.. వైసీపీనేతలు నష్టం చేయడంపై ఆలోచిస్తున్నారు**

చంద్రబాబుగారు తనకున్న విశ్వసనీయత.. అనుభవం.. దూరదృష్టి... పట్టుదలతో కేంద్రప్రభుత్వం, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహాయసహకారాలతో సూపర్ -6 ను విజయవంతంగా అమలుచేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మోదీ, పవన్ కల్యాణ్ లు రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తుంటే, ఈ రాష్ట్రంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి, వైసీపీనేతలు రాష్ట్రానికి, ప్రజలకు ఎలా నష్టం చేయాలా అని ఆలోచిస్తున్నారని, వారు ఇప్పటికైనా పిచ్చిమాటలు, విషప్రచారం కట్టిపెట్టి తమ పద్ధతి మార్చుకుంటే మంచిదని ప్రత్తిపాటి హితవుపలికారు. కూటమిప్రభుత్వంలో అవినీతికి స్థానం లేదని, అధికారులు.. ప్రజాప్రతినిధుల పనితీరును ముఖ్యమంత్రి ఎప్పుడూ గమనిస్తూనే ఉంటారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

# మట్టి గణపతి విగ్రహాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి






**పెన్ పవర్, గుంటూరు,ఆగస్ట్.26**

గుంటూరు ఫినిక్స్ మాల్ వద్ద మట్టి గణపతి విగ్రహాలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ .... “ప్లాస్టిక్ గణపతులను వదిలి, సహజ పదార్థాలతో తయారైన మట్టి విగ్రహాలను ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా మన పర్యావరణాన్ని రక్షించవచ్చని, ప్రతి చిన్న ప్రయత్నం ప్రకృతి కోసం పెద్ద మార్పు తెస్తుందన్నారు. పండుగ సమయంలో ఈ విధమైన ప్రయత్నాలు భవిష్యత్తు తరాల కోసం స్ఫూర్తిదాయకంగా ఉంటాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజీల, తులసి యోగేష్, దాసరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో మహిళా సమాఖ్య కార్యనిర్వాహక సమావేశం



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 26:**

మండల కేంద్రమైన భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ సమావేశ హాలు నందు మంగళవారం జరిగిన మహిళ సమైక్య కార్యనిర్వహక సమావేశం జాలాది ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా భట్టిప్రోలు మండల రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ అనగానే శాంతా లక్ష్మి హాజరై వారు మాట్లాడుతూ స్వమిత్వ-ఇళ్ల సర్వే, వ్యవసాయ భూములు రిసర్వే గురించి వివరించారు సమావేశంలో సూపర్వైజర్ శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యా వాలంటీర్లను 220 మందిని గుర్తించాలని వీరికి ఒక్కొక్కరికి పదిమంది చొప్పున 2,200 మందిని నిరక్ష రాశులయిన మహిళలను పురుషులను గుర్తించాలని చెప్పారు. తదనంతరం వేమూరు క్లస్టర్ కంచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్న సంఘాలు గ్రామ సంఘాల సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ప్రతి ఒక్క మహిళకు ఆర్థిక లావాదేవీల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీమన్నారాయణ ప్రాజెక్ట్ నిర్ణయించిన లక్ష్యాల మేరకు పాడి గేదలు కోళ్ల పెంపకం సోలార్ గడ్డి పెంపకం బ్యాంకు లింకేజీ స్త్రీ నిధి ఉన్నతి మొబైల్ బుక్ కీపింగ్ జీవిక పనులు తరుతగతిన పూర్తి చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మండల సమైక్య ఈసీ సభ్యులు వివోఎ లు,సీసీలు పాల్గొన్నారు.

# ఓలేరు గొరిగపూడి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 26**



మండలంలోని ఓలేరు,గొరిగ పూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ, యూరియా ను అధికంగా వాడటం వల్ల వచ్చే నష్టాలను తెలియచేశారు.కేవలం నిర్దిష్ట మోతాదులో మాత్రమే ఎరువులు వాడాలని,అలా కాకుండా విపరీతంగా పంటకి ఎరువులు వేయటం వల్ల మేలు కంటే నష్టమే ఎక్కువ ఉంటుందని తెలిపారు. తర్వాత ఆయా గ్రామాల్లో వరి పంటని పరిశీలించారు.వరిలో ఆకు ముడత పురుగుని గుర్తించారు. ప్రస్తుతానికి ఉధృతి తక్కువగా ఉంది కావున రసాయన పురుగు మందులు అవసరం లేదని తెలిపారు.ఒకవేళ ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే ఫ్లూబెండ మైడ్ 0.5 మి.లీ / లీటరు నీటికి లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ/లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని సూచించారు.ఈ కార్యక్రమం లో ఏ ఇఓలు కారంకి.లక్ష్మీ ప్రసన్న, వి. బుష్,టి.అఖిల, వివిఎలు సుష్మ, జ్యోతి,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కంకర ట్రాన్స్పోర్ట్ వాహనాలు రోడ్ల మీద కంకర పడకుండా ట్రక్ లపై పరదాలు ఏర్పాటు చేసుకోవాలి -కమిషనర్ పులి శ్రీనివాసులు





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్.26.**

మంగళవారం నల్లపాడు, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎన్జీఓ కాలనీ, ఏటి అగ్రహారం తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల కోసం కంకర, ఇసుక తరలించే వాహనాలు ట్రక్ లపై ఏవిధమైన కవర్ చేయకపోవడం వలన రోడ్ల మీద పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కనుక తప్పనిసరిగా ట్రక్ లపై పరదాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నల్లపాడులో పలు ప్రాంతాల్లో పర్యటించి, సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ సచివాలయం పరిధిలో ప్రజలకు కార్యదర్శులు జవాబుదారీగా ఉండాలన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. నూతన రోడ్లు లేదా డ్రైన్ల నిర్మాణాలు చేయాల్సి ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం కంకరగుంట ఆర్యూబి దగ్గర రైల్వే ట్రాక్ వైపు వ్యర్థాలు ఉండడం గమనించి సంబందిత శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేసి, సదరు ప్రాంతంలో వ్యర్థాలు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మీ, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.